ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
సంపుటి : 01
సంచిక : 84
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
శనివారం, 07-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## తెలంగాణతో సహా 5 రాష్ట్రాలకు
# ఎన్నికలు




**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 6**

త్వరలోనే ఎన్నికల నగారా మోగబోతోంది. తెలంగాణతో సహా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరనున్నాయి. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం అన్ని కసరత్తుల్ని పూర్తిచేసింది. వారంలోపు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది. జాతీయ మీడియా సంస్థల ప్రకారం అక్టోబర్ 810 తేదీల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని కథనాలు ప్రచురిస్తున్నాయి.నవంబర్ రెండో వారం నుంచి డిసెంబర్ మొదటి వారం మధ్య పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఎన్నికల సంఘానికి సంబంధించిన వర్గాలు తెలిపినట్లు సమాచారం. రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల్లో ఒకే విడతలో, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లు సమాచారం. 5 రాష్ట్రాల ఎన్నికల తేదీలు వేర్వేరుగా ఉన్నప్పటికీ.. కౌంటింగ్ ఒకే రోజు జరగనుంది.మిజోరాం అసెంబ్లీ కాలపరిమితి డిసెంబర్ 17తో ముగియనుంది. ఇక మిగతా రాష్ట్రాలకు జనవరి వరకు సమయం ఉంది. ఇప్పటికే ఎన్నికల సంఘం ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సంసిద్ధతను పరిశీలించింది. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వ్యూహాలను ఖరారు చేసేందుకు ఎన్నికల సంఘం శుక్రవారం తన పరిశీలకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల కోడ్ అమలు, మద్యం, డబ్బు పంపకాలకు చెక్ పెట్టేందుకు వ్యూహాలను రచిస్తోంది.2024 లోక్‌సభ ఎన్నికల ముందు జరగబోతున్న ఈ 5 రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి కీలకం కానున్నాయి. ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉండగా.. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మిజోరాంలో బీజేపీ మిత్రపక్షమైన మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) అధికారంలో ఉంది.



4 లో

# దరిద్రం పోతుంది

బస్సులు పెడుతాం..
భోజన సౌకర్యం కల్పిస్తాం..
ఎక్కడికైనా కాంగ్రెస్, బీజేపీ నాయకులు వెళ్ళి కరెంట్ వైర్లు పట్టుకోండి.. షాక్ కొట్టి పోతే దరిద్రం పోతుందని మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరెంట్ కనిపించదు.. కేసిఆర్ లెక్క సన్నగా ఉంటుంది.. షాక్ తో జాడిచ్చి తంతే అడ్రస్ లేకుండా పోతారని కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ బహిరంగ సభలో మంత్రి కేటిఆర్ మాట్లాడారు. సంక్రాంతికి గంగిరెద్దుల మాదిరిగా ప్రతిపక్షాలు వస్తున్నాయని మండిపడ్డారు. కేసిఆర్ ఇచ్చేదానికి ఒకటి రెండు ఎక్కువ ఇస్తామని నాలుగు ఓట్లు డబ్బల వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్.. వారికీ సహకరించింది బీజేపీ అన్నారు. తెలంగాణ పై చిత్తశుద్ధితో ఆ రెండు పార్టీలు లేవన్నారు. ప్రధాన మంత్రి మోడీ తెలంగాణ పై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్, బీజేపీ సన్నాసులకు అవి కన్పించడం లేదని మంత్రి ఫైర్ అయ్యారు. ఎలక్షన్ లు రాగానే ఆగం కావద్దన్నారు. పెన్షన్లు పెంచే ఆలోచన కేసిఆర్ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ కు గుండు సున్నా ఇచ్చిన మోడీ కి ఓటు వేయాలా? బండి సంజయ్ అంటుండు.. మోడీ దేవుడిని.. ఎవ్వరికీ దేవుడు.. గ్యాస్ ధర, పెట్రోల్ డిజిల్ ధరలు పెంచినందుకా? రంగస్థలం సినిమా పాటలా ఆ గట్టున ఉంటావా? ఈ గట్టున ఉంటావా తేల్చుకోవాలన్నారు. ఈ గట్టున స్కీమ్ లు ఉన్నాయి.. ఆ గట్టున స్కామ్ లు ఉన్నాయని అన్నారు. ఈ గట్టున ప్రజాసంక్షేమం ఉంది.. ఆ గట్టున 60 ఏళ్ళు జనాన్ని పీక్కు తిన్నవారు ఉన్నారని మండిపడ్డారు.

# ముహమ్మదీకి నోబుల్ బహుమతి



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 6**

ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు. ఇరాన్ మానవహక్కుల కార్యకర్త నర్గేస్ మొహమ్మదీకి నోబెల్ శాంతి బహుమతి లభించింది. తన దేశంలో మహిళలపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా ఆమె పోరాడారు. ప్రస్తుతం ఆమె జైలులో ఉన్నారు. మహిళా హక్కుల కోసం నినదించిన నర్గెస్ మొహమ్మదీకి 2023 సంవత్సరానికి గానూ శాంతి బహుమతి ఇచ్చారు.నర్గేస్ పోరాటం చాలా కష్టంతో కూడుకున్నదని, ఆమెను 13 సార్లు అరెస్ట్ చేశారు, ఐదుసార్లు దోషిగా నిర్ధారించారు. మొత్తం 31 ఏళ్ల జైలు శిక్ష, 154 కొరడా దెబ్బలు విధించారని నోబెల్ ప్రైజ్ కమిటీ తన సందేశంలో పేర్కొంది. ప్రస్తుతం ఆమె ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో ఎవిన్ జైలులో అనేక నేరాలకు శిక్షలను అనుభవిస్తున్నారు.నర్గేస్ మొహమ్మదీ ఇరాన్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 1990 నుంచి ఆమె యాక్టివిస్ట్ గా ఉంది. ఫిజిక్స్ విద్యార్థిగా ఆమె సమానత్వం, మహిళల హక్కుల కోసం నినదించారు. జీవించే హక్కు కోసం పోరాడారు. మహిళల హక్కులు, భావప్రకటన స్వేచ్ఛ, ఫ్రీడమ్ రైట్ ఇలా హక్కుల కోసం పోరాడారని కమిటీ వెల్లడించింది.గతేడాది హిజాబ్ సరిగా ధరించనుందుకు అక్కడి మొరాలిటీ పోలీసులతో చేతిలో దెబ్బలు తిని మహ్సా అమిని అనే యువతి మరణించారు. ఇది ఇరాన్ వ్యాప్తంగా తీవ్ర ఉద్యమానికి కారణమైంది. ఈ ఉద్యమానికి నర్గేస్ మద్దతు ఇచ్చారు. కఠినమైన జైలు పరిస్థితుల నుంచి కూడా ఆమె బయటి ప్రపంచంతో కమ్యూనికేట్ చేయగలిగారని, న్యూయార్క్ టైమ్స్ మహ్సా అమిని మరణ వార్షికోత్సవం సమయంలో వెలువరించిన కథనంలో పేర్కొంది.

3 లో

## ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు బిఆర్ఎస్ భరోసా



# 40 ఏళ్లగా ఇబ్బంది పడుతున్నాం

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 6**

ఏపీ సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. అయితే.. ఈ పర్యటనలో భాగంగా నేడు వామపక్ష తీవ్రవాద నిర్మూలనపై సమీక్ష సమావేశంలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రసంగిస్తూ.. ఏపీ నాలుగు దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాద ముప్పుతో పోరాడుతోందన్నారు. మా ప్రభుత్వ వ్యూహాల వల్ల రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదంహింసాత్మక సంఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. మొదట్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు జిల్లాల్లో విస్తరించిన మావోయిస్టు కార్యకలాపాలు ఇప్పుడు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయని, ప్రభుత్వ చర్యల కారణంగా, వామపక్ష తీవ్రవాదం కేడర్ బలం 2019, 23 మధ్య 150 నుండి 50కి తగ్గిందన్నారు. తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్థిరమైన అభివృద్ధి సామాజికఆర్థిక పురోగతి కీలక పరిష్కారాలు, 2020, 21 నుండి ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా, ఏపీ పోలీసులు 9,371 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేశారు 224 కేసులు నమోదు చేశారు, 3.24 లక్షల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, తగులబెట్టారు. 141 మంది నిందితులను అరెస్టు చేశారన్నారు. ఏఓబీ ప్రాంతంలో గంజాయి పంటను ధ్వంసం చేయడంతో మావోయిస్టులకు నిధులు భారీగా నిలిచిపోయాయన్నారు సీఎం జగన్. 'ఈ నిరంతర ప్రయత్నాల వల్ల 2022లో గంజాయి సాగు 1500 ఎకరాలకు తగ్గిందని, ప్రస్తుత సంవత్సరం అంటే 2023లో అది కేవలం 45 ఎకరాలకు తగ్గింది. అటవీ ప్రాంతాలలో అర్హులైన 1.54 లక్షల మంది గిరిజన రైతులకు 3.23 లక్షల ఎకరాల మేరకు ROFR పట్టాలు జారీ చేశాం. వారి భూములను సాగు చేయడం కోసం వారిని ఆదుకోవడానికి, వారి ఉత్పత్తి ఖర్చుకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతు భరోసాగా రూ.13,500/ ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఇప్పటి వరకు, మేము లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల పథకం కోసం రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ కింద LWE ప్రాంతాల్లో 1087 కిలోమీటర్ల రహదారిని పూర్తి చేసాము. ప్రభుత్వ సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా, పారదర్శకంగా, త్వరితగతిన అందజేయడం కోసం మేము 897 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసాము, ఒక్కొక్కరికి 10 మంది ఉద్యోగులు మరియు ప్రతి 50 గృహాలకు ఒక వాలంటీర్ ఉన్నారు.' అని సీఎం జగన్ అన్నారు.

# ఉప్పల్ స్టేడియానికి ప్రపంచకప్ కళ

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 6 :**

ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ ప్రపంచ కప్ సందడి మొదలుకానుంది. ఈ నేపథ్యంలో రాచకొండ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం లో ప్రపంచ కప్ సందడి మొదలు కానుంది.ఈ నేపథ్యంలో రాచకొండ పోలీసులు అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేశారు.స్టేడియం లోపల బయట 1,500 మంది పోలీసులు, 360 సీసీ కెమెరాలతో భారీ భద్రతా ఏర్పాట్లు కు సిద్ధమయ్యారు.చేశారు. ట్రాఫిక్, శాంతిభద్రతల తో సహా ఆటగాళ్లు మరియు ప్రేక్షకుల భద్రత కోసం వివిధ విభాగాలతో రాచకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. మ్యాచ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు సజావుగా సాగేందుకు మునుపెన్నడూ లేని విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. సుమారు 39,000 సీట్లు సీటింగ్ కెపాసిటీ గల ఈ స్టేడియం అంతటా 1,500 మంది పోలీసు అధికారులను మోహరించడం తో పాటు, వాహన తనిఖీ కేంద్రాల వద్ద స్థలాలు, పార్కింగ్ స్థలాలు సహా మొత్తం 360 సీసీటీవీ కెమెరాలను స్టేడియం, చుట్టుపక్కల ప్రాంతాన్ని కవర్ చేయడానికి ఏర్పాటు చేశామన్నారు. ప్రేక్షకులు వారి టిక్కెట్ల



ఆధారంగా గేట్ల ద్వారా అనుమతిస్తారన్నారు.గేట్ నెంబర్ 1 ద్వారా ప్రవేశం కేవలం ఆటగాళ్లకు మాత్రమే పరిమితం చేయబడుతుందని వేరెవ్వరికి గెట్ నెంబర్ 1 నుండి అనుమతి ఉండదని చౌహాన్ స్పష్టం చేశారు. భద్రత, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, AR ఫోర్స్, SOT, CCS, షీ టీమ్, మౌంటెడ్ పోలీస్, వజ్ర, ఫైర్ టెండర్లు మరియు ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో సహా ఆటగాళ్లు మరియు ప్రేక్షకుల భద్రత కోసం వివిధ విభాగాలతో భారీ బందోబస్తు ఏర్పాట్లు సమన్వయం చేయబడ్డాయని డిఎస్ చౌహాన్ తెలిపారు.CCTV ఫుటేజీని పర్యవేక్షించడానికి మరియు తక్షణ చర్య తీసుకోవడానికి దక్షిణం వైపున ఉన్న G6 బాక్స్ వద్ద జాయింట్

మిగతా 4 లో

# పదేళ్లలో పెరిగిన నేరాలు.. ఘోరాలు

**పోలీసులకు వరంలా**
**ప్రజాప్రతినిధుల జోక్యం**
**పాత్రికేయులపై పెరిగిన దాడులు**
**పత్రికా స్వేచ్ఛలో భారత దేశం**
**161 వ స్థానం**
**సామాన్యునికి అందని న్యాయం**
**సివిల్ కేసుల్లో పెరిగిన పోలీసుల జోక్యం**

4 లో



ప్రభాత జయభేరి jayabheridaily.com

సమాజంలో మార్పును అందరూ ఆశిస్తారు.
కాని ఆ మార్పు ఎవరో తీసుకురావాలని కోరుకుంటారు
తప్ప మార్పు తమనుండే రావాలని కోరుకోరు.

అయితే ప్రజాస్వామ్యం మార్పును తెచ్చేందుకు
ప్రజలందరికీ ఐదేళ్ళకొకసారి అవకాశాన్నిస్తుంది.
ఆ అవకాశమే ఎన్నికలు.

తమ జీవితాల్లో మార్పును ఆశించే అందరూ
వివేచనతో, విచక్షణతో ఆలోచించి తమ అవకాశాన్ని
వినియోగించుకున్నట్లయితే తాము ఆశించిన
మార్పు తప్పక వస్తుంది.

## మీ ఓటుతోనే అది సాధ్యం

చపాతి రోలర్
గుర్తుంచుకోండి



మార్పును
ఆశించండి

# ఆదార్ పార్టీ

ALLIANCE OF DEMOCRATIC REFORMS PARTY

అధికార భాగస్వామ్యం - సామాజిక న్యాయం - ప్రజా సంక్షేమం

www.adrparty.org

# ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు బిఎల్ఆర్ భరోసా









✍ జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి..త్వరలో రాబోతున్న ఎన్నికల దృష్ట్యా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్. ఈ సమావేశంలో పార్టీ నాయకుల, కార్యకర్తల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకున్నారు. అనంతరం మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా ప్రతి ఇంట్లో కేసీఆర్ ఉన్నారని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరింది అంటే అది ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రమేనని, మరెక్కడాలేదని అన్నారు. అలాగే పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, ఎన్నికల సమయం దగ్గర పడిందని కార్యకర్తలందరూ ఏకమై పని చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని పార్టీ శ్రేణులు అధ్యధిక మెజారిటీతో గెలిపించాడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బండారి లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని, దానికి తగిన విధంగా కృషి చేస్తామని పార్టీ శ్రేణులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గంకు వంద పడకల ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ రెండు రోజుల క్రితమే జీవో విడుదల చేసిన విషయం మీ అందరికీ తెలుసని, మరో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అదే క్రమంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి వినతి పత్రం కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా ప్రకటించక మునుపే బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవలో ఉన్నానని, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గం కోసం ఇప్పటికే రెసిడెన్షియల్ జోన్ గా ఒకటి, 100 పడకల ఆసుపత్రి అని ఇలా రెండు జీవోల విడుదలకు కృషి చేశానని, ఇకముందు కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఉప్పల్ నియోజకవర్గం లో ప్రజలు చూస్తారని హామీ ఇచ్చారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లో ఉన్నానని అదేవిధంగా బిఎల్ఆర్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోనీ ఎన్నో పేద కుటుంబాలకు తన వంతు సహాయంగా ఆరోగ్యానికి, ఉన్నత చదువుకు, ఆడపిల్లల పెళ్లిళ్లకు, విదేశాల చదువుకు ఇలా ఎవరికి ఏ అవసరం ఉన్నా బిఎల్ఆర్ ట్రస్టు ద్వారా చేస్తున్నామని, నియోజకవర్గ దళితులకు దళితబంధు, ముస్లీం సోదరులకు మైనారిటీ బంధు, బీసిలకు బీసీ బంధు, నిరుపేదలకు గృహలక్ష్మి ఇలా చెప్పుకుంటూపోతే అనేకమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉన్నాయనీ ప్రతి పథకం లబ్దిదారులకు చేరవేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాలను నియోజకవర్గ పేద కుటుంబాలకు అందాలనే సంకల్పంతో ఇన్సూరెన్స్ కూడా తన సిబ్బందితో ప్రతి కాలనీలో సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు వెళ్తానని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడతానని తెలియజేశారు.



## ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం నూతన కమిటీ

✍ జయభేరి, బాపట్ల :

బాపట్ల సంజీవ్ గాంధీ కాలనీలో(సూర్యలంక రోడ్డు) బాపట్ల జిల్లా బాపట్ల ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా దేవరకొండ శంకర్రావు ఆయన మాట్లాడుతూ ఎరుకల జాతి అభివృద్ధి కోసం, జాతి హక్కుల సాధన కోసం, ఐకమత్యం కోసం, ఎరుకల తెగ సమాజానికి అవసరమైన సేవలు చేయుటకు అనగారిన కుర్రు తెగ ఆత్మగౌరవ ఉనికి, అభివృద్ధిని కాపాడుటకు ప్రధానంగా మన తెగ మూలపురుషుడైన ఏకలవ్యని విగ్రహాలు ఏర్పాటు చేయడంతో ఏరుకుల తెగకు సంబంధించి రాష్ట్ర నల్గొండ నుండి రాష్ట్ర కమిటీలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్ టి అట్రాసిటీ కేసుల గురించి, ఎస్టి ఎరుకుల వారికి భూ సమస్యల గురించి, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు గురించి మా దృష్టికి తీసుకువస్తే కమిటీల్లో చర్చించుకుని సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నూతన కమిటీ అధ్యక్షులు పేరం సాంబశివరావు, గౌరవాధ్యక్షులు పల్లపు బిక్షాలు, ప్రధాన కార్యదర్శి దేవరకొండ పవన్ కుమార్, కోశాధికారి ఇట్ట శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇట్ట ధన కోటేశ్వరరావు, సెక్రెటరీ బండి కాళీ కృష్ణ, ఉపాధ్యక్షులు పేరం సుబ్బారావు, గౌరవ సలహాదారు పేరం వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు దేవరకొండ నాగరాజి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కట్ట రామాంజనేయులు, దేవరకొండ రాము(రాష్ట్ర ఉపాధ్యక్షులు) సభ్యులు పాల్గొన్నారు.



## యువకులు క్రీడల్లో రాణించాలి

### గుండ్లపోచంపల్లిలో యువకులకు స్పోర్ట్స్ కిట్ల అందించిన చైర్ పర్సన్

✍ జయభేరి, మేడ్చల్ :

యువకులు తమకు ఇష్టమైన క్రీడల్లో రాణించి రాష్ట్రానికి,దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణంలో భాగంగా యువతకు అందజేస్తున్న స్పోర్ట్స్ కిట్లను మద్దుల లక్ష్మి మున్సిపల్ కమిషనర్ రాములు తో కలిసి పలు వార్డులకు చెందిన యువకులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు. సీఎం కేసీఆర్ యువకులను ప్రోత్సహిస్తు అందజేస్తున్న స్పోర్ట్స్ కిట్లను యువకులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి,అమరం హేమంత్ రెడ్డి,భేరి బాలరాజు,అంథోనమ్మ ఫిలిప్స్,రాజకుమారి సుధాకర్,మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సురేందర్ గౌడ్,సకారబోయిన వెంకటేష్,డి.కృష్ణారెడ్డి,సత్తిరెడ్డి,దొడ్ల మధు,డప్పు నర్సింగ్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు బతుకమ్మ చీరలు అందజేసిన కౌన్సిలర్ రాజకుమారి

✍ జయభేరి, మేడ్చల్ :

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో స్థానిక కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజకుమారి మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో మహిళలు గొప్పగా జరువుకునే వేడుక బతుకమ్మ పండుగ అని మహిళలకు పండుగ కానుకగా సీఎం కేసీఆర్ చీరలను ప్రభుత్వ సారె గా అందిస్తున్నడాని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్

### మరోసారి మంత్రి మల్లారెడ్డికి నిరసన సెగ

✍ జయభేరి, మూడుచింతలపల్లి :

అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని ఆద్రాస్ పల్లి గ్రామంలో శుక్రవారం రూ.25 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. మిగతా రాష్ట్రాలు సైతం తెలంగాణను ఆదర్శంగా తీసుకుని వారు కూడా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు రుణపడి ఉండాలని కాంగ్రెస్, బీజేపీ నాయకులను తరిమి కొట్టాలని, కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను కూర్చోబెట్టాలని అన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ జహంగీర్ వార్డ్ సభ్యులు,శామిర్ పేట్ మండల అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్ , మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, కేశవరం మాజీ సర్పంచ్ హరిమోహనరెడ్డి,ఉపర్ పల్లి మాజీ సర్పంచ్ రవి,పోతారం సర్పంచ్ హరి మోహన్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ముదిరాజ్ భవన్ ప్రారంభోత్సవ అనంతరం మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**మంత్రి మల్లారెడ్డికి నిరసన సెగ**

మూడుచింతలపల్లి మండలంలోని ఆద్రాస్ పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు వచ్చిన మంత్రి మల్లారెడ్డికి సొంత నియోజిక వర్గంలో మరోసారి నిరసన సెగ తగిలింది. గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి మల్లారెడ్డిని మహిళలు చుట్టుముట్టి దళితబంధు, గృహలక్ష్మి పథకాలను కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు అర్హులుగా కావలంటే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాల అని ప్రశ్నించారు. అలాగే బతుకమ్మ చీరల్లో సైతం నాణ్యత లేదని మీ ఇంట్లో వారు కట్టుకుంటారా అని నిలదీశారు. మంత్రికి తమ సమస్యలను వివరించేందుకు వస్తే నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.





## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన తూముకుంట చైర్మన్ కారంగుల

✍ జయభేరి, తూంకుంట అక్టోబర్6 :

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తూంకుంట చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట్, సింగాయిపల్లి లలో చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సురేష్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు .



## అర్చన కాలనీ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం



✍ జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డ్ పరిధిలోని అర్చన కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 4వ వార్డ్ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు శుక్రవారం రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కాలనీలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. మంత్రి మల్లారెడ్డి సానుకూలంగా స్పందించారని నిధులు మంజూరు చేయించి కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, కోశాధికారి మన్మధరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమాన్లు, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, కమలాకర్ రెడ్డి, బూర అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ గౌడ్, గంగయ్య, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల రూపురేఖలు మారుస్తాం



### మేడ్చల్ 13వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి మల్లారెడ్డి

✍ జయభేరి, మేడ్చల్ :

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేస్తు పురపాలికల రూపురేఖలు మారుస్తుందాని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, యూజిడి, పనులను మంత్రి చామకూర మల్లారెడ్డి చైర్ పర్సన్ శ్రీమతి మర్రి దీపిక నర్సింహా రెడ్డి,స్థానిక కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి పల్లె,పట్టణం అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు.కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కుల,వర్గ,వర్ణ బేధాలు లేకుండా అంధరికి అందుతున్నాయని అన్నారు.మేడ్చల్ పట్టణ ప్రగతికి కృషి చేస్తున్న మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ ను మంత్రి అభినందించారు.అనంతరం కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి,చైర్ పర్సన్ దీపికా నర్సింహ రెడ్డిల సహకారంతో 13 వ వార్డును అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.వార్డులో నూతన సిసి,బిటి రోడ్లు,అంతర్గత మురుగు కాలువల,నిర్మాణాలతో దీర్ఘకాలిక ప్రజా ఇబ్బందులను తొలగించామని అన్నారు.వార్డులో ఏమైనా సమస్యలుంటే తనకు తెలియజేస్తే మంత్రి మల్లారెడ్డి,చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి ధృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కొఆప్షన్ సభ్యులు,ప్రజాప్రతినిధులు,స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

✍ జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్ 8 :

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. తూంకుంట మున్సిపాలిటీ అంతాయిపల్లిలోని ఓ ప్రైవేటు వెంచర్ లో ఉరివేసుకుని ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న శవపంచనామా నిర్వహించారు. మృతుడికి సంబంధించిన వివరాలకు ప్రయత్నించగా సెల్ఫోన్ ద్వారా మృతుడి పేరు సాయి(28) గా గుర్తించారు. ప్రేమ వివాహం చేసుకొని మేడ్చల్లో నివాసముంటూ మిల్లర్ పై కూలీగా పని చేస్తున్నాడు. తూముకుంట లో నివాసముండే తన తల్లి దగ్గరికి వచ్చిన తను పనికి వెళ్లాలి అని ఉదయాన్నే వెళ్లిపోయి అంతాయిపల్లి లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉప్పల్ స్టేడియానికి ప్రపంచకప్ కళ

కమాండ్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.B.D టీమ్‌ల సహాయంతో విధ్వంస నిరోధక తనిఖీలు మ్యాచ్ ముగిసే వరకు రౌండ్ ది క్లాక్ నిర్వహించబడతాయన్నారు.ప్రతి సబ్ఇన్‌స్పెక్టర్ మరియు అంతకంటే ఎక్కువ ర్యాంక్‌కు VHF సెట్‌ల కేటాయించమన్నారు.అలాగే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థ నిర్వహించబడుతుందన్నారు.స్టేడియం మరియు పార్కింగ్ ప్రదేశాలలో భద్రతను నిర్ధారించడానికి బాంబు నిర్వీర్య బృందం మరియు స్నిఫర్ డాగ్‌లను రంగంలోకి ధింపుతామని చౌహాన్ స్పష్టం చేశారు.స్టేడియంలోని అన్ని ఎంట్రీ పాయింట్ల వద్ద యాంటీ విధ్వంసక తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లు చేసేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి గేటు వద్ద ప్రేక్షకుల మొబైల్ ఫోన్‌లను గుర్తించేందుకు ముగ్గురు మొబైల్ టెక్నీషియన్‌లతో సంఘవిద్రోహ ఎలిమెంట్స్ కదలికలను పర్యవేక్షించేందుకు బృందాలను నియమించమన్నారు.స్టేడియం మరియు చుట్టుపక్కల సమర్థవంతమైన బందోబస్త్ ఉండేలా గేట్ నంబర్ 1, 3, 4, 7, & 8 వద్ద పోలీసు బలగాలను మోహరించారాని చౌహాన్ వెల్లడించారు. వీక్షకులు నిషేధిత వస్తువులైన దీపాలు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టెలు, లైటర్లు, బైనాక్యులర్లు, నాణేలు, రైటింగ్ పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్ లు, పెర్ఫ్యూమ్‌లు, బ్యాగులు మరియు బయటి ఆహార పదార్థాలను తీసుకెళ్లడం నిషేధించబడుతాయన్నారు.అధికారులు నిర్దేశించిన ధరలను అనుసరించి మహిళలు మరియు విక్రయదారులపై ఈవ్ టీజింగ్‌లను నియంత్రించేందుకు షీ టీమ్‌లు మరియు విజిలెన్స్ బృందాలను నియమించారాని పేర్కొన్నారు రాచకొండ సీపీ చౌహాన్. వీక్షకులు జెన్‌పాక్ట్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్ మరియు ఉప్పల్ రింగ్ రోడ్ నుండి విశాల్ మార్ట్, రామంతపూర్ వరకు మరియు నిర్దేశించిన TSIIC పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయడానికి అనుమతి లేదన్నారు.ప్రేక్షకులను మధ్యాహ్నం 12 గంటల లోపే స్టేడియం లోకి అనుమతిస్తారన్నారు.ప్రేక్షకుల భద్రత కోసం, తక్షణ వైద్య సేవలు అందించేందుకు 7 అత్యవసర అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచుతునట్లు వివరించారు.




## పదేళ్లలో పెరిగిన నేరాలు.. ఘోరాలు

**-పోలీసులకు వరంలా ప్రజాప్రతినిధుల జోక్యం..**

**-పాత్రికేయులపై పెరిగిన దాడులు**

**పత్రికా స్వేచ్ఛలో భారత దేశం 161 వ స్థానం**

**-సామాన్యునికి అందని న్యాయం**

**-సివిల్ కేసుల్లో పెరిగిన పోలీసుల జోక్యం**

**✍ జయభేరి, పెద్దపల్లి :**

చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలుగా ఈ మూడు సింహాలు అయితే కనిపించని ఆ నాలుగో సింహ మేరా పోలీస్ అంటూ సినిమాలో అంటున్న మాటలు నిజంగా నిజమైతే ఎంత బాగుండు అనుకుంటూ సినిమా హాలు నుండి బయటకు వచ్చే ప్రేక్షకులకు పిడుగు పాటు... ఏంటంటారా పోలీసుల తనిఖీల పేరుతో వేధింపులు... మన వారైతే ఒక్క నమస్తేతో రైట్ అంటూ వెళ్లిపోవచ్చు. కానీ సామాన్యుని పరిస్థితి కొంత ఇబ్బందిగా మారింది. గతంలో కంటే ప్రస్తుతం కొంతమంది పోలీసుల్లో మార్పు కనిపించినా, మరి కొంతమంది మాత్రం అహంకారానికి ఖాకీ చొక్కా అంబాసిడర్ గా మార్చుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ పదేళ్లలో రామగుండం కమీషనరేట్ పరిధిలో నేరాలు, ఘోరాలు పెరగగా సివిల్ పంచాయతీల్లో పోలీసుల జోక్యం అధికమైందనే చెప్పాలి. దీనికి కొంతమంది అధికార ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటం కూడా కొంతమంది పోలీసులకు అవకాశంగా మారింది. దీని వల్ల పోలీస్ వ్యవస్థకు మచ్చ వచ్చినా, పై స్థాయి అధికారుల ఒత్తిడి కూడా ఉందనే చెప్పాలి. జిల్లా ఏర్పడిన మొదట్లో బొంపెల్లి సంఘటన మొదలు కొని... మొన్న జరిగిందని ఆరోపణలు ఉన్న మైనర్ బాలిక అత్యాచారం, హత్య కేసు ప్రజలు ఇప్పటికీ మరిచి పోవడం లేదు... తలా పాపం తిలా పిడికెడు అన్నట్లుగా ఇందులో కొంతమంది పాత్రికేయులు అధికారుల మోచేతి నీళ్లకు అలవాటు పడిన వారు ఉన్నారు. వీరి వల్ల కొంతమంది పాత్రికేయులను లక్ష్యంగా చేసుకొని ఇటు పోలీసులు అటు ప్రజాప్రతినిధులు ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు పెరుగుతున్నాయి. విలేకరుల విది నిర్వహణలో పోలీసుల జోక్యం ఎంతలా పెరిగిందంటే ఏదైనా వార్త కవరేజ్ కు వెళ్తున్న వారిని ఆపి మరీ విచారించే వరకు. ఎందుకు ఇలా అంటే ప్రజాప్రతినిధుల ఒత్తిడితో పాటు వారిపై ఏమైనా వార్తలు రాస్తే కక్ష సాధింపు చర్యల వరకు. ఇదిలా ఉండగా జిల్లాలో కొంతమంది పోలీసులు మాత్రం పోలీస్ స్టేషన్ లోనే సివిల్ పంచాయాతీలు మొదలు పెట్టారు. ప్రస్తుతం భూ కబ్జాలు, భూ మాఫియా పెరిగి పోవడంతో సామాన్యునికి న్యాయం అందని ద్రాక్షగానే మిగిలింది. ఎక్కడైనా ఇరు పక్షాల సమస్యలు విన్న తర్వాత న్యాయం చెప్పాలి, కానీ నేడు ఓ ప్రజాప్రతినిధి నుండి ఫోన్ వస్తే చాలు బాధితుడిని గేటు లోపలికి వచ్చే ప్రసక్తే లేదన్నట్టుగా వ్యవహారిస్తున్నారు కొంతమంది పోలీసులు. అధికారులే అలా ఉంటే ఇక సిబ్బంది గురించి చెప్పాల్సిన అవసరం లేదేమో. ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో అయితే ఏకంగా సర్పంచ్ తోనే సెటిల్ మెంట్లు చేయిస్తున్నాడంటే ఈ విషయం అధికారుల దృష్టికి వేళ్ళ లేదా అని పలువురు చర్చించు కోవడం గమనార్హం. మరికొంత మంది తమ పరిది కాదంటే తమది కాదని భాదితులను ఇబ్బంది పెడుతూ తిప్పించు కుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికీ పత్రికలకు రాని, ఎఫ్ ఐఆర్నలో నమోదు కానీ వార్తలు ఎన్నో ఉన్నాయి. గత నెలలో ఓ బడా వ్యాపారులు పేకాట ఆడుతూ పట్టుబడితే అంతా గప్ చూప్ గా మారిపోయింది. కేసు లేదు, ప్రెస్ మీట్ లేదు. అదే వారం రోజుల క్రితం మాత్రం పేకాటలో పలువురు పట్టుబడ్డారు. ఈ వ్యత్యాసమే ప్రజల్లో ప్రశ్నలకు అవకాశంగా మారింది. పెద్దపల్లి జిల్లాలో పోలీసుల సెటిల్ మెంట్లు పెరిగి పోయాయనే మాటలకు నిదర్శనం బాధితులు పత్రికలను ఆశ్రయించడమే. దీని వల్ల అయినా ప్రజలందరికి తెలిసి, కొంతలో కొంత న్యాయం జరుగుతుందనే ఆశ. సామాన్యునికి న్యాయం జరగాలంటే ప్రజాప్రతినిధుల పోద్బలం ఉంటేనే న్యాయం జరుగుతుందనేది ప్రస్తుత పరిస్థితులు చెబుతున్నాయి. మనం ఎన్నుకున్న ప్రజాప్రతినిధి సక్రమంగా ఉంటేనే అన్ని శాఖల అధికారులు కూడా ప్రజలకు భయపడుతూ పనిచేస్తారు. కానీ ప్రజా ప్రతినిధి అనే వ్యక్తి అధికారులకు అండగా ఉంటే ఇక సామాన్యుడికి ఏ విధమైన న్యాయం జరుగుతుందనేది వేయి డాలర్ల ప్రశ్న. ప్రస్తుతం ఒక సర్వే నివేదిక ప్రకారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ విషయంలో 180 దేశాలలో భారత్ 161వ స్థానంలో ఉండటం చూస్తే ఎంత ఘోరమైన పరిణామాలు జరుగుతున్నవో అర్థమవుతుంది. ఇంకా చెప్పుకుంటూ పోతే అది ఒడవని ముచ్చట్లు తెగని పంచాయతీగానే ఉంటుందనే జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా కొంతమంది అధికారులు ప్రజల మన్ననలకు కృషి చేస్తే నాలుగు తరాల వరకు పేరు చరిత్ర పుటల్లో, రాబోయే తరానికి ఆదర్శ నాయకునిగా నిలిచి పోతుందనడంలో ఎలాంటి సంశయం లేదు.

## కరెంట్ షాక్ తగిలి పోతే.. దరిద్రం పోతుంది

**✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 6**



వరంగల్ జిల్లా బీఆర్ఎస్ బహిరంగ సభలో మంత్రి కేటిఆర్ మాట్లాడారు... సంక్రాంతికి గంగిరెద్దుల మాదిరిగా ప్రతిపక్షాలు వస్తున్నాయని మండిపడ్డారు. కేసిఆర్ ఇచ్చేదానికి ఒకటి రెండు ఎక్కువ ఇస్తామని నాలుగు ఓట్లు డబ్బుల వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్.. వారికీ సహకరించింది బీజేపీ అన్నారు. తెలంగాణ పై చిత్తశుద్ధితో ఆ రెండు పార్టీలు లేవన్నారు. ప్రధానమంత్రి మోడీ తెలంగాణ పై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాయమాటలతో మోసం చేస్తుందని, కాంగ్రెస్‌హాయంలో కరెంట్ కష్టం ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కరెంట్ పై సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ బిజెపి నాయకులకు బంపర్ ఆఫర్ ఇస్తున్నామని, బస్సులు పెడుతాం భోజన సౌకర్యం కల్పిస్తాం ఎక్కడికైనా కాంగ్రెస్ బిజెపి నాయకులు వెళ్ళి కరెంట్ వైర్లు పట్టుకోండని అన్నారు. షాక్ కొట్టి పోతే దరిద్రం పోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.కరెంట్ కనిపించదు..కేసిఆర్ లెక్క సన్నగా ఉంటుంది... షాక్ తో జాడిచ్చి తంతే అడ్రస్ లేకుండా పోతారని అన్నారు. ఒకటా రెండా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా కేసిఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ సన్నాసులకు అవి కన్పించడం లేదని మంత్రి ఫైర్ అయ్యారు. ఎలక్షన్ లు రాగానే ఆగం కావద్దన్నారు. పెన్షన్లు పెంచే ఆలోచన కేసిఆర్ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ కు గుండు సున్నా ఇచ్చిన మోడీ కి ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. బండి సంజయ్ అంటుండు.. మోడీ దేవుడిని.. ఎవ్వరికీ దేవుడు.. గ్యాస్ ధర, పెట్రోల్ డిజిల్ ధరలు పెంచినందుకా? అని మండిపడ్డారు. రంగస్థలం సినిమా పాటలా ఆ గట్టున ఉంటావా? ఈ గట్టున ఉంటావా తేల్చుకోవాలన్నారు. ఈ గట్టున స్కీమ్ లు ఉన్నాయి.. ఆ గట్టున స్కామ్ లు ఉన్నాయని అన్నారు. ఈ గట్టున ప్రజాసంక్షేమం ఉంది.. ఆ గట్టున 60 ఏళ్ళు జనాన్ని పీక్కు తిన్నవారు ఉన్నారని మండిపడ్డారు.వినయ్ భాస్కర్ మాస్ లీడర్.. జనం ఈలలతో పెద్ద పెట్టున నినాదాలు చేయడంతో ఇంత మాస్ లీడర్ వినయన్నా అనుకోలేదన్నారు. తెలంగాణ ఉద్యమానికి మూల కేంద్రమయ్యిందన్నారు. ఓరుగల్లు గడ్డ కేసిఆర్ కు వెన్నుదన్నుగా నిలిచిందని తెలిపారు. అదే స్ఫూర్తితో వినయ్ భాస్కర్ ను రికార్డు బద్దలయ్యే మెజారిటీతో గెలిపించాలన్నారు. టాలెంట్ ఎవరు సొత్తు కాదని, ఎన్ఆర్ఐ లు ఎక్కడ ఉన్నా జన్మభూమి లో కంపెనీలు పెట్టి స్థానికులకు ఉపాధి కల్పించండని తెలిపారు. Y2k లాంటి సంక్షోభలను ప్రపంచం ఎదుర్కొందన్నారు. భారత జనాభాలో అత్యధిక మానవ వనరులు ఉండడం అతి పెద్ద అసెట్ అన్నారు. భారత్ ప్రపంచాన్ని శాసించే దేశంగా ఎదగాలన్నారు. సింగపూర్, జపాన్ వంటి దేశాల్లో మానవ వనరులు తప్ప ప్రకృతివనరులు లేవన్నారు. హైదరాబాద్ లో పెట్టుబడులే కాకుండా 8 ఐటి హబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉన్నచోట పని కల్పిస్తున్నామని, హైదరాబాద్ ధీటుగా ఐటి కంపెనీలు నిర్మించడం జరిగిందన్నారు. వరంగల్ పిల్లలు ప్రపంచం వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు.

**కేయు విద్యార్థులకు సారీ**

కేయూలోని పరిణామాలను మంత్రి కేటీఆర్ కు విద్యార్థులు వివరించారు. దీంతో స్పందించిన కేటీఆర్ యూనివర్సిటీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో విద్యార్థులకు జరిగిన ఇబ్బందులపై క్షమాపణ చెప్పారు. రాంపూర్ లో ఐటి పార్క్ వద్ద మంత్రి కేటీఆర్ ను కేయు విద్యార్థులు కలిశారు. విద్యార్థుల డిమాండ్స్ పై సానుకూలంగా స్పందించారు. విద్యార్థులపై పెట్టిన కేసులు నెత్తివేయాలని సిపికి ఆదేశించారు. యూనివర్సిటీలోని సమస్యలపై ఉన్నత విద్యాశాఖ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆశావర్కర్ల సేవలు గుర్తున్నాయ్.. త్వరలో పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. వరంగల్ లో మంత్రి పర్యటన కొనసాగుతుంది. రాంపూర్ ఐటి పార్క్ లో Quadrant టెక్నాలజీ సాఫ్ట్ వేర్ కంపెనీ ని ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రిని ఆశా వర్కర్లు కలిసి మాట్లాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఆశ వర్కర్లకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. ఎవరో.. రెచ్చకోడితే మీరు ధర్నాలు చెయ్యకండని సూచించారు. కారోన టైంలో మీరు చేసిన సేవలు గుర్తు ఉన్నాయన్నారు. త్వరలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. అనంతరం హన్మకొండ ప్రగతినగర్ లోని 15 MLD STP , సేవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (మురుగునీటి శుద్ధి కేంద్రం) ను, నిట్ ప్రాంతంలో జంక్షన్‌ను, రూ. 30 లక్షల నిధులతో నిర్మించిన ఎన్ఐటి జంక్షన్, మడికొండ ఐటీ పార్క్ లో క్వాడ్రాంట్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో..మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ఎమ్మెల్యేలు, ఎంపీ దయాకర్ పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

**2 నెలలు పని చేయండి.. 5 సంవత్సరాలు సేవ చేస్తా.. ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

**✍ జయభేరి, కాప్రా :**

ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్లో మల్లాపూర్ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తల మనోభావాల ఆధారంగా పార్టీ జరిపిన సర్వే లోనా పేరు వచ్చిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లకాలం పడి ఉంటానని ఆయన తెలిపారు. ఉద్యమకారులందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తానని.. హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త నాయకులకు కార్యాలయాల్లో పనులు అయ్యే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి నివాసయోగ్య ప్రాంతాలుగా మార్చినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించినట్లు లక్ష్మారెడ్డి వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అందరికీ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అశోక్ నగర్ లో హై టెన్షన్ విద్యుత్ తీయాల సమస్య, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. లక్ష మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

మాజీ కార్పొరేటర్ గొల్లూర్ అంజయ్య మాట్లాడుతూ.. బండారి అంటే భరోసాని..గుణవంతుడు, ధనవంతుడు పదవులు లేకపోయినా పనులు చేశారని..ఎమ్మెల్యే గెలిస్తే మరెన్నో పనులు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదు

**✍ జయభేరి, సూర్యాపేట :**

- కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం సీఎం బ్రేక్ ఫాస్ట్
- దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ
- సిఎం బ్రేక్ ఫాస్ట్ తో విద్యావ్యవస్థలో సమూల మార్పులు
- ఈ పథకం ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,48,408 మంది విద్యార్థులకు లబ్ది
- ప్రజల బాధలు తెలిసిన నాయకుడు కేసీఆర్
- విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసిన మంత్రి జగదీష్ రెడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకమని సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య మంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం మాట్లాడుతూ... దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదన్నారు. సిఎం బ్రేక్ ఫాస్ట్ తో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని, స్కూల్స్‌లో డ్రాప్ ఔట్స్ తగ్గించి, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు బ్రేక్ ఫాస్ట్ పథకం నాంది పలకనుందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలో 67,255 మంది విద్యార్థులకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,48,408 మంది విద్యార్థులకు లబ్దిచేకూరనుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు. వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రజలు అడిగినా అడగకపోయినా, ఏ వర్గానికి ఏమి కావాలో తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పార్టీలకతీతంగా రాజకీయాలకు కచ్చితంగా ఎన్నికలకు సంబంధం లేకుండా సంక్షేమ కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్న ఏకైక ముఖ్యమంత్రి రాష్ట్రంలో కేసీఆర్ మాత్రమే అని కొనియాడారు. ఒక పథకం అమలుచేసే ముందు కుటుంబ పెద్దగా తండ్రి ఎలా ఆలోచిస్తారో అదే కోణంలో ఆలోచిస్తారని చెప్పారు. అందుకే అవి విజయవంతం అవుతున్నాయని, సామాజిక మార్పునకు కారణమవుతున్నాయని తెలిపారు. సీఎం బ్రేక్ఫాస్ట్ విద్యార్థుల కడుపు నింపడమే కాదు, పనులకు వెళ్లే లక్షలాదిమంది తల్లులకు ఆసరా అని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఎల్ల్వారం విద్యార్థుల శారీరక దృఢత్వాన్నికూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు కావలసిన పోషకాలు ప్రోటీన్లు, విటమిన్ల సమ్మేళనంతో బ్రేక్ ఫాస్ట్ ను అందించనునట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ మంత్రి బ్రేక్ ఫాస్ట్ చేశారు. కార్యక్రమం లో పాల్గొన్న ఎంపి బడుగుల, కలెక్టర్ వెంకట్రావు అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, డి.ఈ.ఓ అశోక్, మున్సిపల్ చైర్మన్ పరిమాల అన్నపూర్ణమ్మ, కమీషనర్ రామానుజుల రెడ్డి, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం

**✍ జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినివిద్యార్థుల కోసం చేపట్టిన ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమన్ని శుక్రవారం పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ లోని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖమంత్రి చమకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, మున్సిపల్ కమిషనర్, పురప్రముఖులు, ఎంఈఓ, ఎంఆర్ఓ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం

**రూ. 2,800 కోట్ల పెట్టుబడితో సెమీ కండక్టర్ పరిశ్రమ**

**✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 6**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. తాజాగా ప్రపంచ స్థాయి కంపెనీ కేయిన్స్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. కేయిన్స్ నిర్ణయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది కేయిన్స్ టెక్నాలజీ సంస్థ. రూ. 2,800 కోట్ల పెట్టుబడితో ఓసాట్, కాంపౌండ్ సెమీ కండక్టర్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమ ద్వారా 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సెమీ కండక్టర్ పరిశ్రమకు ఆతిథ్యం ఇచ్చే ప్రతిష్ఠాత్మక ప్రపంచ గమ్యస్థానాల లీగ్‌లో తెలంగాణ చేరినందుకు గర్వకారణంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఫ్యాక్స్ కాన్, కార్నింగ్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్..
# 'హాయ్ నాన్నా' గాజుబొమ్మ

నేచురల్ స్టార్ నాని, బ్యూటీఫుల్ మృణాల్ ఠాకూర్ తొలిసారి జంటగా నటిస్తున్న పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'హాయ్ నాన్నా'. హాయ్ నాన్నా సాధారణ ప్రేమకథ కాదు, ఈ చిత్రం తండ్రీకూతుళ్ల అందమైన, భావోద్వేగ ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తుంది. వైర ఎంటర్టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బేబీ కియారా ఖన్నా నాని కూతురిగా నటించింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా, మేకర్స్ చిత్రం సెకండ్ సింగిల్‌గాజు బొమ్మ పాటని విడుదల చేసారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ పాటను లాంచ్ చేశారు. ''నన్ను కదిలించినట్లే ప్రతి తండ్రిని హత్తుకునే పాటిది. #గాజుబొమ్మ! టీమ్‌కి శుభాకాంక్షలు!! #హాయ్‌నాన్నా" అని మహేష్ బాబు పేర్కొన్నారు. గాజు బొమ్మ ఒక తండ్రి, కూతురు పంచుకునే అందమైన ప్రేమను ఎస్టాబ్లిష్ చేసింది. ఈ పాట తన కూతురికి పంచిన ప్రేమతో పాటు సింగిల్ పేరెంట్‌గా ఉండటంలో అతని భావోద్వేగ అనుబంధం ప్రజెంట్ చేస్తోంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ ప్రత్యేకమైన పాటకు సరైన ట్యూన్ ని స్వరపరిచారు. తన సొంత వాయిస్‌లో పాటకు భావోద్వేగాలను కూడా జోడించాడు. కంపోజింగ్ లో వయొలిన్, ఫ్లూట్, అకౌస్టిక్, బాస్ గిటార్ లు వాడిన తీరు అద్భుతంగా వుంది. ఇది ఇటీవలి కాలంలో బెస్ట్ సోల్ ఫుల్ నంబర్‌లలో ఒకటిగా నిలిచింది. అనంత శ్రీరామ్... కూతురి పట్ల తండ్రికి ఉన్న ఆరాధనను తెలిపే చక్కని సాహిత్యం అందించారు. నాని, కియారా ఖన్నాల లవ్లీ కెమిస్ట్రీ విజువల్స్‌ని అందంగా చూపించింది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి సాను జాన్ వరుగీస్ ISC డీవోపీగా, ప్రవీణ్ ఆంథోని ఎడిటర్ గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. సతీష్ ఈవీవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.హాయ్ నాన్నా ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.






# టైగర్ నాగేశ్వరరావు
## అక్టోబర్ 20న ఇండియన్ సైన్ లాంగ్వేజ్

మాస్ మహారాజా రవితేజ తన తొలి పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా వున్నారు. వంశీ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్ ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2ని అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై అభిషేక్ అగర్వాల్ ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో నిర్మించారు. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోయేలా చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు . ప్రమోషన్స్‌పై భారీగా ఖర్చు చేస్తూ, సినిమాపై ఉత్సాహం నింపేందుకు నిర్మాత తన సజెషన్స్ ఇస్తున్నారు. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను ఇటీవల ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో రవితేజ అండ్ టీం లాంచ్ చేశారు. మేకర్స్ ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో కూడా ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో ఒక యాంకర్ క్లిప్‌లోని కంటెంట్‌ను వివరిస్తున్నారు. భారతదేశంలోనే సైన్ భాషలో విడుదలైన తొలి ట్రైలర్ ఇదే. మిగతా ట్రైలర్స్‌తో పాటు సైన్ లాంగ్వేజ్ ట్రైలర్‌కి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేయాలని అక్టోబర్ 20న ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో కూడా సినిమాను విడుదల చేస్తున్నట్లు నిర్మాత అనౌన్స్ చేశారు. టైగర్ నాగేశ్వరరావు ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో విడుదలయ్యే మొదటి భారతీయ చిత్రం. భారతీయ సినిమాలో ఇది నిజంగా స్వాగతించదగిన మార్పు. ఈ సినిమా ప్రమోషన్ కోసం మేకర్స్ అంతా రెడీ అవుతున్నారు. తదుపరి ప్రమోషన్‌ల కోసం వారు బిగ్గర్ ప్లాన్స్ తో వున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని రెండు పాటలను విడుదల చేశారు. ఈ రెండు పాటలు కూడా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ ఈ చిత్రంలో కథానాయికలు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ మదీ ఐఎస్‌సి, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ కాగా, మయాంక్ సింఘానియా సహ నిర్మాత. టైగర్ నాగేశ్వరరావు దసరా సందర్భంగా అక్టోబర్ 19న అన్ని దక్షిణాది భాషలు, హిందీలో విడుదల కానుంది. తారాగణం: రవితేజ, నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, రేణు దేశాయ్, అనుపమ్ ఖేర్ తదితరులు

# అవన్నీ అబద్ధాలే..!

అనుపమ పరమేశ్వరన్.. కేవలం ఆమె అందం కోసమే థియేటర్‌కెళ్లే అభిమానులు కోకొల్లలు. తెరపై కంటే అనుపమ ఇన్‌స్టాలో పెద్ద స్టార్. ఆమె ఫాలోవర్స్ సంఖ్య దాదాపు 14 మిలియన్ల పైమాటే. అది ఆమె క్రేజ్. అనుపమలో బహుముఖప్రజ్ఞ దాగుంది. బాగా పాడుతుంది. బాగా బొమ్మలేస్తుంది. బాగా నటిస్తుంది.. అందుకే ఈ మలయాళ మందారానికి అంత క్రేజ్. దానికి తగ్గట్టే రూమర్లు కూడా బాగానే వినిపిస్తుంటాయి. ఇటీవల ఓ రూమర్ అనుపమనే కాదు, ఆమె కుటుంబసభ్యుల్ని సైతం ఇరిటేట్ చేసింది. అదేంటంటే.. 'ఓ టాలీవుడ్ స్టార్‌హీరోను అనుపమ పెళ్లాడబోతున్నది. త్వరలోనే నిశ్చితార్థం జరుగనున్నది' ఇదీ ఆ రూమర్. దీనిపై అనుపమ తల్లి స్పందించారు. 'ఇవన్నీ పిచ్చి మాటలు. తనకు చాలా కెరీర్ ఉంది. ఎన్నో ఆశలు కూడా ఉన్నాయి. ఆమెపై మాకూ ఎన్నో ఆకాంక్షలున్నాయి. అప్పుడే పెళ్లేంటి? తను సాధించాల్సింది చాలా ఉంది. ఇలాంటి మాటలు నమ్మకండి. అనుపమ కెరీర్ ఇప్పుడే మొదలైందని మేం భావిస్తున్నాం' అని చెప్పారు అనుపమ పరమేశ్వరన్ తల్లి సునీత పరమేశ్వరన్. ప్రస్తుతం 'టిల్లూ స్క్వేర్'లో నటిస్తున్నది ఈ అందాలభామ.



# పాయల్ రాజ్‌పుత్ మంగళవారం ఏమయ్యిందో ఏమిటో

మహాసముద్రం సినిమాతో ప్రేక్షకులను నిరాశపర్చాడు అజయ్ భూపతి. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ ఆర్ఎక్స్ 100 ఫేం పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో మరోసారి మంగళవారం తెరకెక్కిస్తున్నాడని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో ఫీ మేల్ ఓరియెంటెడ్ సబ్జెక్ట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, కాన్సెప్ట్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. మేకర్స్ విడుదల చేసిన మహాలక్ష్మమ్మ జాతర నేపథ్యంలో అగ్రెసివ్‌గా సాగే గణగణ మోగాలిరా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా మరో సాంగ్ అప్‌డేట్ అందించారు. అక్టోబర్ 7న సాయంత్రం 4:05 గంటలకు ఏమయ్యిందో ఏమిటో పాటను లాంఛ్ చేయనున్నట్టు ప్రకటిస్తూ లుక్ విడుదల చేశారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com